క్లుప్తంగా

నేటి నుంచి జయంత్యుత్సవాలు

సిద్ధివినాయక ఆలయంలో ఏర్పాట్లు



సిద్ధివినాయక ఆలయం

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని హద్నూర్ శివారులో వెలిసిన సిద్ధివినాయక ఆలయంలో శుక్రవారం నుంచి జయంత్యుత్సవాలు జరగనున్నాయి. ఇందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం స్వామి వారికి వేదఘోష, దీప ప్రజ్వలన, ధ్వజారోహణం, స్వస్తిపుణ్యాహవచనం, అభిషేకం, దేవతా ఆహ్వానం తదితర కార్యక్రమాలు జరగనున్నాయి. ఉత్సవాలకు ఆలయ పరిసర ప్రాంతాల నుంచే కాకుండా కర్నాటక, మహారాష్ట్రాలకు చెందిన భక్తులు కూడా పెద్ద ఎత్తున తరలి వస్తారు. ఉత్సవాలకు పలువురు ప్రముఖులు హాజరు కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు



సర్వే చేస్తున్న ఎంపీడీవో యాదగిరి

సంగారెడ్డి టౌన్: అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించాలని సంగారెడ్డి ఎంపీడీవో యాదగిరి అన్నారు. గురువారం సంగారెడ్డి మండలంలోని పసల్వాది గ్రామంలో రేషన్ కార్డుల ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్ కార్డుకు అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

క్రీడాస్ఫూర్తి అవసరం



బహుమతులు అందజేస్తున్న నాయకులు

నారాయణఖేడ్: క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని తహశీల్ గ్రౌండ్‌లో గురువారం మోదీ కప్ సీజన్ 2 క్రికెట్ టోర్నీలో భాగంగా గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. మొదటి విజేతగా నిలిచిన బీఎస్ వీర్‌శెట్టి టీమ్, రెండో విజేత వినయ్ టీమ్ సభ్యులను అభినందించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌స్వరూప్ షెట్కార్, ఎస్‌ఐ శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు బీఎస్ వీరశెట్టి, కౌన్సిలర్లు సద్దాం, మాజీ ఎంపీటీసీ ముజామిల్, న్యాయవాది బస్వరాజ్, బీజేపీ నాయకులు అరుణ్ రాజ్ శేరికార్, రామకృష్ణ, కాంగ్రెస్ యువ నాయకుడు బీయస్ సాయి పాల్గొన్నారు.

ఉత్సాహంగా ముగ్గులు, పతంగుల పోటీలు



విజేతలతో అనుపమారెడ్డి

నారాయణఖేడ్: సంక్రాంతి సంబురాల్లో భాగంగా ఈ-తక్షిల ఉన్నత పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ముగ్గులు, పతంగుల పోటీలు నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొని రంగువల్లులు వేశారు. అలాగే యువకులు పతంగుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి సతీమణి అనుపమారెడ్డి బహుమతులను అందజేశారు. పతంగుల పోటీల్లో విజేతలకు భవాని గ్రాఫిక్స్ నిర్వాహకులు చందన, లయన్ రాజ్‌కుమార్ అందజేశారు.

పైలెట్ ప్రాజెక్టుగా మెదక్

సాగు భూముల వివరాల సేకరణ: హైమావతి

చేగుంట (తూప్రాన్): మండలంలోని వడియారం, నక్కరాజుపేట, చిన్న శివనూర్, బోనాల గ్రామాల్లో సాగుకు యోగ్యంగా లేని భూముల వివరాలను జిల్లా సంక్షేమ అధికారి హైమావతి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మెదక్ జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణ, మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులం పిలుస్తోంది

- 5 నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాలు
- ఫిబ్రవరి 1 వరకు దరఖాస్తుల స్వీకరణ
- అదే నెల 23న ప్రవేశ పరీక్ష
- దరఖాస్తుల సమర్పణలో స్వల్ప మార్పులు



గిర్మాపూర్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): 2025–26 విద్యా సంవత్సరానికి గాను గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. 5 నుంచి 9వ తరగతి వరకు చేరే విద్యార్థులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ క్రమంలోనే ఈసారి చేరికల్లో కొన్ని మార్పులు చేసింది. గతంలో ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ ఉంటే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేది. ఈ ఏడాది నుంచి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను ముందే సమర్పించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. గతంలో 5వ తరగతికి ఒకసారి, 6 నుంచి 9వ తరగతులకు మరోసారి దరఖాస్తులను స్వీకరించేవారు. అర్హత పరీక్షలు సైతం వేర్వేరు తేదీల్లో నిర్వహించేవారు. ఈ ఏడాది నుంచి అందరికీ ఒకేసారి దరఖాస్తులను స్వీకరించి అర్హత పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

మొదలైన దరఖాస్తుల స్వీకరణ

2024 డిసెంబర్ 21వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ మొదలైంది. ఫిబ్రవరి 1వ తేదీ దరఖాస్తులకు చివరి గడువుగా నిర్ణయించారు. అదే నెల 23న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులు ముందుగా మీ సేవా కేంద్రాల ద్వారా కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను పొందాల్సి ఉంటుంది.

అవసరమైన సర్టిఫికెట్లు..

- ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుంచి బోనఫైడ్ లేదా జనన ధ్రువీకరణ పత్రం.
- ఆధార్ కార్డుతోపాటు మొబైల్ నంబర్, ఒక దరఖాస్తుకు మాత్రమే పని చేస్తుంది. (ఓటీపీతో లాగిన్ అవ్వాలి)
- విద్యార్థి ఫొటోతోపాటు గ్రామీణ ప్రజల వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు ఉండాలి. పట్టణ ప్రజల వార్షిక ఆదాయం రూ.2 లక్షలలోపు మాత్రమే ఉండాలి.

సద్వినియోగం చేసుకోవాలి

గురుకులాల్లో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అన్ని పత్రాలతో మీ సేవ కేంద్రాలకు వెళ్లి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలి. ఈసారి తీసుకొచ్చిన స్వల్పమార్పులను గమనించాలి.

– గౌతమ్ రెడ్డి, ఆర్‌సీఓ, ఉమ్మడి మెదక్ జిల్లా



సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ పాండు



సర్వేను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ తదితరులు

సాగు భూములకే రైతు భరోసా

అందోలు ఆర్డీఓ పాండు

వట్‌పల్లి(అందోల్): సాగుకు యోగ్యమైన భూములకే రైతుభరోసాను ప్రభుత్వం అందించనుందని అందోలు ఆర్డీఓ పాండు అన్నారు. గురువారం అందోలు మండల పరిధిలోని అందోలు, జోగిపేట మున్సిపాటితో పాటు అక్సాన్‌పల్లి, దానంపల్లి, డాకూర్, నాదులపూర్ గ్రామాల్లో రెవెన్యూ, వ్యవసాయాధికారులు రైతుభరోసా క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగుభూముల వివరాలను పక్కాగా చేపట్టడంతో పాటు సర్వేను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విష్ణుసాగర్, డిప్యూటీ తహసీల్దారు మధుకర్‌రెడ్డి, ఏఈఓలు శ్రీకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లిలో...

మండల పరిధిలోని వట్‌పల్లి, ఖాదిరాబాద్, దేవునూర్, ఉసిరికపల్లి, మర్వెల్లి గ్రామాల్లో సాగుకు యోగ్యంలేని భూముల నిర్ధారణ సర్వేను చేపట్టారు. ఈ సందర్భంగా రాయికోడ్ ఏడీఏ సత్యనారాయణ సర్వేను పరిశీలించారు.

సర్వే ప్రక్రియ పరిశీలన

ఝరాసంగం(జహీరాబాద్): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న పలు పథకాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. గురువారం మండల పరిధిలోని ఈదులపల్లిలో ట్రెయినీ కలెక్టర్ మనోజ్ సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల సూపర్ చెక్, రేషన్ కార్డు, రైతు భరోసా సర్వేలపై ఆరాతీశారు. అర్హులైన వారిని ఎంపిక చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

సాగు భూములను పరిశీలించిన ఆర్డీఓ

జహీరాబాద్: సాగులో ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినందున అందుకు అనుగుణంగా అధికారులు సర్వే పనులు చేపట్టారు. గురువారం జహీరాబాద్ ఆర్డీఓ రామ్‌రెడ్డి జహీరాబాద్, అల్లీపూర్ ప్రాంతాల్లో పర్యటించి సర్వే తీరును పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో సిబ్బంది చేస్తున్న సర్వే గురించి తెలుసుకున్నారు. గూగుల్ మ్యాప్ ఆధారంగా సాగులో ఉన్న భూముల వివరాలు తీసుకోవడంతో పాటు సాగుకు యోగ్యంగా లేని భూములు, రహదారులు, వెంచర్లకు సంబంధించిన వివరాలు నమోదు చేస్తున్నారు. సర్వేలో తహసీల్దార్ రవీందర్, ఏఈఓ ప్రదీప్, రైతులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పోలీసుల తనిఖీలు



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు



ఆటోను తనిఖీ చేస్తున్న పోలీసులు

న్యాల్‌కల్(జహీరాబాద్): రాష్ట్ర సరిహద్దులో గల కర్నాటక రాష్ట్రం బీదర్ పట్టణంలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు రాష్ట్ర సరిహద్దు వద్ద పెద్ద ఎత్తున తనిఖీలు చేపట్టారు. రూరల్ సీఐ జెక్కుల హన్మంత్ ఆధ్వర్యంలో హద్నూర్ ఎస్‌ఐ చల్లా రాజశేఖర్ సిబ్బందితో కలిసి కర్నాటక నుంచి రాష్ట్రంలోకి వస్తున్న ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

బర్దీపూర్ శివారులోనూ...

ఝరాసంగం(జహీరాబాద్): బీదర్ పట్టణంలో జరిగిన ఘటన నేపథ్యంలో గురువారం మండల పరిధిలోని బర్దీపూర్ శివారులోనూ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు శివకుమార్, శ్రావణి, సత్యనారాయణ, వెంకట్ రామ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

నారాయణఖేడ్: మండలంలోని తుర్కపల్లి, గంగాపూర్ గ్రామాలకు చెందిన తుర్కపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1993 నుంచి 2000 వరకు కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు గురువారం తుర్కపల్లి పటేల్‌చెరువు వద్ద సమ్మేళనం నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా సంక్రాంతి పండుగకు సొంత గ్రామాలకు వచ్చిన నేపథ్యంలో ఈ విధంగా కలుసుకోవడం ఆనందంగా ఉందని వారు చెప్పారు.

IN THE COURT OF THE PRL. SR. CIVIL JUDGE AT BIDAR
RA No. 23/2019

Lalitabai died per her L.Rs ...Appellants

Versus

Ramlu and another ...Respondents

Sub suit for declaration etc.,

To.

Respondent No.1:

Ramlu S/o Late Baburao Biradar, age about 45 years, Occu: private work resident of Rajampeth C/o Ganga Nursary Sangareddy, Dist. Medak-AP

Whereas, the above named appellants, have filed the above appeal, against the respondents for declaration. You have failed to put in to appearance in the instant case in-spite of notice by the court and also through registered post. so this court hereby issue the notice to you calling upon you to appear in this court in person or through pleader authorized by all of you on the at Bidar on 28-2-2025 at 11.00 am to answer the claim and also to produce on that day all the documents upon which you intend to rely in support of your defense.

Take notice that, in default of your appearance on the day before mentioned, the appeal will be heard and determined in your absence.

Given under my hand and the seal of the court on this the16th day of January 2025 at Bidar.

//By Order of the court//

Sd/- **Chief Ministerial Officer,**
Prl. Sr. Civil Judge Bidar

వ్యవసాయ యోగ్యంకాని భూముల గుర్తింపు



భూములను పరిశీలిస్తున్న అధికారులు

కంగ్టి(నారాయణఖేడ్)/నారాయణఖేడ్/కల్హేర్(నారాయణఖేడ్): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతుభరోసా కోసం అర్హులను గుర్తించడంలో భాగంగా వ్యవసాయ యోగ్యంకాని భూముల గుర్తింపు సర్వే గురువారం ప్రారంభమైంది. మండలంలోని కంగ్టి, తడ్కల్, జమ్గి(బీ), బోర్గి, నాగుర్(బీ), నాగన్‌పల్లి తదితర గ్రామాల్లో ఆయా ఏఈఓలు, రెవెన్యూ సిబ్బందితో కలిసి సర్వే చేపట్టారు. నాలా భూములు, ఇళ్లు, రోడ్లు, ప్రభుత్వం స్వీకరించిన భూములు, రాళ్ల రప్పల భూములపై సర్వేచేసి నమోదు చేశారు. తడ్కల్‌లో 86 సర్వే నెంబర్‌లో రెడ్డి పండరికి చెందిన 1.05 ఎకరాల భూమిలో ఫంక్షన్‌హాల్ ఉండడంతో వ్యవసాయేతర భూమిగా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓలు హన్మండ్లు, స్వాతి, షరీఫ్, గీత, సంతోష్, భార్గవ్‌చారి, నాగేందదర్, సీనియర్ అసిస్టెంట్ తాజొద్దీన్, రికార్డు అసిస్టెంట్లు సాయులు, మోహన్, జూనియర్ అసిస్టెంట్లు రావుఫ్, మాణిక్యం, గోపాల్, గోవింద్‌కుమార్, వీఆర్‌ఏలు విఠల్, తుకారాం పాల్గొన్నారు. అదేవిధంగా పలు గ్రామాల్లో ఎంపీడీఓ సత్తయ్య, పంచాయతీ కార్యదర్శిలు రేషన్ కార్డుల కోసం సర్వే నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి పట్టాదారు పాస్ పుస్తకాల్లో భూమి విస్తీర్ణం, ఇంట్లో కుటుంబాలు తదితర అంశాలు పరిశీలించారు. అలాగే ఖేడ్ మండలం సంజీవన్‌రావుపేట, కాంజీపూర్ గ్రామాల్లో ఏఈఓ సతీష్ కుమార్, రెవెన్యూశాఖ సిబ్బంది జైపాల్, శంకర్, హన్మంతు సర్వే నిర్వహించారు. కల్హేర్ పరిధి సిర్గాపూర్‌లో ఆర్డీఓ అశోక్ చక్రవర్తి, కల్హేర్‌లో వ్యవసాయశాఖ ఏడీఏ నూతన్‌కుమార్ భూములను పరిశీలించారు. కార్యక్రమాలలో తహసీల్దార్ ఉమాశంకర్, ఏఓ హరికృష్ణ, ఆర్‌ఐ మదన్‌మోహన్, ఏఈఓ భాస్కర్, ఏఓ వెంకటేశం, ఏఈఓ కృష్ణవేణి పాల్గొన్నారు.

ఊరూరా భూముల పరిశీలన

జహీరాబాద్ టౌన్: రైతు భరోసా పథకం అమలులో భాగంగా వ్యవసాయ యోగ్యంకానీ భూములను గుర్తించేందుకు అధికారులు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండలంలో అధికారులు ఆరు బృందాలుగా ఏర్పడి సర్వే నిర్వహిస్తున్నారు. మొదటి రోజు రంజోల్, కొత్తూర్(బి), చిరాగ్‌పల్లి, హోతి(బి), శేఖాపూర్, అల్లీపూర్ తదితర గ్రామాల్లో అధికారులు భూముల వెరిఫికేషన్ చేపట్టారు. కార్యక్రమంలో ఏడీఏ భిక్షపతి, ఏఓ.లావణ్య, ఏఈఓ. ప్రదీప్‌కుమార్, వీరేందర్, రాజు, శివప్రియ, ఆర్‌ఐ రుక్మొద్దీన్, డీటీ సతీష్, సర్వేయర్ శశికాంత్ తదితరులు పాల్గొన్నారు. గ్రామం మ్యాప్ ఆధారంగా నాన్ అగ్రికల్చర్ భూములను గుర్తించారు.

ఇళ్లపై వేలాడుతున్న యమపాశాలు

- బిక్కుబిక్కుమంటూ ప్రజల జీవనం
- విద్యుత్ తీగలు సరిచేయాలని విన్నపాలు



కృష్ణాపూర్‌లో ఇళ్లపై విద్యుత్ వైర్లు

ఝరాసంగం(జహీరాబాద్): గ్రామాలలో చాలాచోట్ల ఇళ్లపై ఉన్న విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయి. నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఫలితంగా ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. విద్యుత్ తీగలు ఇంటికి ఆనుకొని ఉండటంతో పలుమార్లు విద్యుత్ షాక్‌లు వస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. షాక్ వచ్చిన సమయంలో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీయాల్సి వస్తుందని చెబుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యం

ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు సరి చేయడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో ప్రజలు తమకు తోచిన విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కర్రల సహాయంతో వేలాడుతున్న తీగలు పైకి చేసి సరి చేసుకుంటున్నారు.

ప్రమాదాలు జరుగుతున్నా పట్టింపేదీ?

గత ఏడాది జనవరి నెలలో పొట్టిపల్లిలో బాలుడు గాలిపటం ఎగురవేస్తుండగా విద్యుత్ షాక్‌గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఝరాసంగంలో ఇంటిపై ఉన్న విద్యుత్ తీగలు తగిలి ఓ యువకుడు మృత్యువాత పడ్డాడు. ఇలా పలు ఘటనలు చోటుచేసకున్నా అధికారులు స్పందించడంలేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



చిలమామిడిలో కర్రల సహాయంతో..

విద్యుత్ తీగలు సరి చేయాలి



ఇళ్లపై వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలి. ప్రమాదాలు జరిగి మత్యువాత పడుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలి.

–జగదీశ్వర్, పొట్టిపల్లి, ఝరాసంగం

సంక్షిప్త వార్తలు

◆ ఎమ్మెల్యేను కలిసిన ఉప్పర సంఘం నాయకులు

సంగారెడ్డి రూరల్: సంగారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను ఉప్పర సంఘం నాయకులు గురువారం కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఉప్పర సంఘం అధ్యక్షుడు మురళీ కృష్ణ మాట్లాడుతూ.. ఉప్పర సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన కేలండర్‌ను 20న ఆవిష్కరించేందుకు హాజరు కావాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రవి, మధుసూదన్ రెడ్డి తదితరులున్నారు.

◆ క్రీడలతో మానసికోల్లాసం

పుల్‌కల్(అందోల్): మండల పరిధిలోని సింగూరులో నందికంటి శేఖర్ జ్ఞాపకార్థం క్రికెట్, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో యువకులతోపాటు రైతులు పాల్గొన్నారు. గురువారం పుల్‌కల్ ఎస్‌ఐ క్రాంతికుమార్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

◆ శివదీక్ష మాలధారణ

సదాశివపేట(సంగారెడ్డి): శివనామస్మరణలతో పట్టణ పరిధిలోని శివాలయాలు గురువారం మార్మోగాయి. పట్టణంలోని సంగమేశ్వర, ఎడ్ల బజార్ బసవేశ్వర, శంభులింగేశ్వర, ఈశ్వర మార్కండేయ మందిరాల్లో అధిక సంఖ్యలో శివదీక్ష మాలధారణ చేశారు. నేటి నుంచి శివరాత్రి వరకు శివనామస్మరణతో నిత్యం ఉదయం సాయంత్రం పూజలు చేసి శివదీక్ష చేపట్టి పూర్తి చేస్తారు.

◆ నేడు వేలంపాట

జహీరాబాద్ టౌన్: అల్గోల్ రోడ్డులో గల ప్రసిద్ధి చెందిన సిద్ధేశ్వర దేవస్థానంలో 2025–26 సంవత్సరానికి కొబ్బరికాయలు, పూజా సామగ్రి విక్రయాలకు సంబంధించి శుక్రవారం వేలం పాట నిర్వహిస్తున్నారు. ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనాలని ఆలయ ఈఓ శివ రుద్రప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనేవారు రూ. 25 వేలు డిపాజిట్ చేయాలన్నారు.

◆ మునిపల్లిలో సర్వే పూర్తి

మునిపల్లి(అందోల్): మండలంలోని ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తయిందని ఎంపీడీఓ హరినందన్‌రావు గురువారం తెలిపారు. 10954 మంది దరఖాస్తు చేయగా వారిలో 10,886 ఇళ్లను సర్వే కార్యక్రమంను పంచాయతీ కార్యదర్శులు నిర్వహించారు. 868 మంది అందుబాటులో లేకపోవడం వారి పూర్తి వివరాలు అందలేదన్నారు.

◆ నేడు డయల్ యువర్ డీఎం

నారాయణఖేడ్: స్థానిక ఆర్టీసీ డిపోలో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీఎం మల్లేశయ్య గురువారం తెలిపారు. మరిన్ని మెరుగైన సేవలను అందించటంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజలు తమ సూచనలు, సమస్యలను 99592 23170 నంబరుకు ఫోన్‌చేసి తెలియజేయాలని కోరారు.

రేషన్ కార్డుల జారీకి సర్వే



పెద్దాపూర్‌లో సర్వే నిర్వహిస్తున్న ఎంపీడీఓ, ఎంపీఓ

వెల్దుర్తి(తూప్రాన్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కొత్త రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపడుతున్నట్లు ఎంపీడీఓ ఉమాదేవి పేర్కొన్నారు. ఈ మేరకు మండలంలోని పెద్దాపూర్, వెల్దుర్తి పంచాయతీ పరిధిలో ఇంటింటి సర్వే నిర్వహించారు. కుల గణన సర్వే ఆధారంగా రేషన్ కార్డు జాబితాలో వచ్చిన వివరాలను క్షేత్రస్థాయిలో విచారించి అర్హులను ఎంపిక చేయడానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ విఠ్ఠేశ్వర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సర్వేను జాగ్రత్తగా నిర్వహించాలి

కలెక్టర్ వల్లూరు క్రాంతి



చిమ్నాపూర్‌లో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

కంది(సంగారెడ్డి): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల సర్వేను తప్పులు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. కంది మండలంలోని చిమ్న పూర్‌లో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర సంక్షేమపథకాల సర్వేను ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి హరిచందనతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు కలిసి సాగులేని, వెంచర్లు చేసిన భూములను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీవో మహేందర్‌రెడ్డితోపాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హులకే పథకాలందాలి

తహసీల్దార్ కమలాద్రి, ఎంపీడీఓ నాగేశ్వర్‌గుప్తా

శివ్వంపేట(నర్సాపూర్): అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందించడంతో సిబ్బంది పాత్ర కీలకమని తహసీల్దార్ కమలాద్రి, ఎంపీడీఓ నాగేశ్వర్‌గుప్తా అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అసలైన లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సేకరించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల ఎంపికలో సమగ్రంగా వివరాలు సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ షఫీయొద్దీన్, ఎంపీఓ తిరుపతి రెడ్డి, ఏఓ లావణ్య, తదితరులు ఉన్నారు.